క్లుప్తంగా

198 కేసులు పరిష్కారం

భీమునిపట్నం: భీమిలిలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 198 కేసులు పరిష్కారమయ్యాయి. భీమిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో భీమిలి, ఆనందపురం, పద్మనాభం, పీఎం పాలెం పోలీస్టేషన్ల పరిధిలోని కేసులు జడ్జిలు పి.నాగేశ్వరరావు, డి.సోని ఆధ్వర్యంలో పరిష్కరించారు.

ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం



ప్రమాణం చేస్తున్న రంగనాథ స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు

ఆనందపురం : మండలంలోని గుడిలోవలో ఉన్న రంగనాథస్వామి ఆలయం నూతన పాలక మండలి సభ్యులు శనివారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గత పాలక వర్గం పదవీకాలం ఇటీవల ముగిసింది. దీంతో ప్రభుత్వం మరలా కొత్త పాలక వర్గాన్ని నియమించింది. ఈ మేరకు కోరాడ గిరిరాజు పాలక మండలి చైర్మన్‌గా, సభ్యులుగా ఈతలపాక అప్పయ్యమ్మ, దనియాల చంద్రలక్ష్మి, కోరాడ రోహిణి, బాలి అప్పలకొండ, చందల అప్పలరాజు, మల్లువలస సతీష్, అర్చకుడు కామేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో చిరికి నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

రోగాల నివారణకే టీకాలు

ఆనందపురం : రోగాల బారి నుంచి ప్రజలను రక్షించడానికే ముందస్తు టీకాలు వేస్తారని ప్రముఖ వైద్య నిపుణులు యెర్ని కుమారి అన్నారు. మండలంలోని మిందివానిపాలెంలో గల విశ్వనాథ ఫార్మాస్యూటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో గ్రామంలో జాతీయ టీకా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యెర్ని కుమారి మాట్లాడుతూ ముందస్తుగా టీకా వేయడం వల్ల పోలియో, క్షయ వంటి రోగాల నుంచి ప్రజలను రక్షించవచ్చన్నారు. టీకాలపై ప్రజలు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మందుబాబులు తప్పించుకోలేరు



కారుషెడ్ కూడలిలో తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ సీఐ కాంతారావు

పీఎం పాలెం : స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ కాంతారావు పర్యవేక్షణలో శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు పోలీసులు నిర్వహించే డ్రంకన్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన వారికి భారీ జరిమానా విధించడంతోపాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

కారు డ్రైవర్ ఆత్మహత్య

పీఎం పాలెం : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... బక్కన్నపాలెం కే 3 కాలనీలో బసవ రాంబాబు (29), భార్య భూలక్ష్మి, కుమార్తెతో కలిసి నివసిస్తున్నాడు. అతను కారు డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం కాలనీకి సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన వ్యక్తిని పోలీసులు గమనించి రాంబాబుగా గుర్తించారు. మృతుని భార్యకు సమాచారం అందించగా ఈ నెల 15నుంచి ఇంటికి రాలేదని, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉందని పోలీసులకు తెలిపింది. ఆర్థిక సమస్యలు ఏమీ లేవని, ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో తెలియదని చెప్పింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుని భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హెచ్‌సీ సన్యాసిరావు దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ప్రజలకు మేలు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీతోనే భీమిలి ప్రజల తలరాతలు మారుతున్నాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన భీమిలి మండలం అన్నవరం పంచాయతీ నుంచి పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులుతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అంతకు ముందు ఆయన సంగివలస ముగ్గురు అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేలాది మంది ద్విచక్ర వాహనాలు, కార్లతో ర్యాలీగా అన్నవరం తీర ప్రాంతానికి చేరుకున్నారు. దారి పొడవునా అక్కడివారు పువ్వులతో స్వాగతం పలికారు. తీన్‌మార్, బాణసంచాలతో రహదారులు మార్మోగిపోయాయి. అన్నవరం పంచాయతీ ఎర్రయ్యపాలెంలో రామాలయం, గ్రామదేవతలకు పూజలు చేసి అనంతరం తీరంలో గంగమ్మతల్లికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. తనకు మారోసారి వైఎస్సార్‌సీపీ తరపున భీమిలి నుంచి పోటీ చేసేందుకు టికెట్ ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. భీమిలి ప్రజల సహకారంతో మరోమారు గెలిచి సీఎంకు కానుకగా అందిస్తానన్నారు. ఇక్కడి ప్రజలు తనకు ఎంతో ఇచ్చారన్నారు. దీనికి ప్రతిఫలంగా వారికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు తాను ఇచ్చుకోవాల్సి వుందన్నారు. తాను పూర్వజన్మలో మత్స్యకారుడినై ఉంటానన్నారు. అందుకే ప్రతిసారి స్వచ్ఛమైన మనసులు కలిగిన వారు తనను ఆదరిస్తున్నారన్నారు. భీమిలి ప్రజల భవిష్యత్తే తన భవిష్యత్తుగా పనిచేసి చూపిస్తానన్నారు.

ప్రపంచ పటంలో భీమిలి...

భీమిలి మారుమూల ప్రాంతంలో ప్రపంచస్థాయి ఒబెరాయ్ స్టార్ హోటల్ నిర్మాణానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నడుం బిగించారన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేయడానికి ఇక్కడి ప్రజలంతా సహకరిస్తున్నారన్నారు. డీవీస్ సౌజన్యంతో రూ.2 కోట్లతో తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మించి మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. చిట్టివలస జ్యూట్ కార్మికుల సమస్యలు పరిష్కరించగా ఇంకా ఒక్క శాతం మాత్రమే బకాయిలు మిగిలిపోయాయన్నారు.



అన్నవరం సభలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అన్నవరం మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆరు లైన్ల రహదారి రానుందన్నారు. అనంత పద్మనాభస్వామి ఘాట్ రోడ్డుతోపాటు ఆలయ నిర్మాణం, ప్రాంద్రంగి వద్ద గోస్తనీనదిపై వంతెన పూర్తి చేస్తామన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ భీమిలిని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దారన్నారు. అన్ని పార్టీలకు అతీతంగా ఆయనకు అభిమానులు ఉన్నారన్నారు. వారి సహకారంతో ప్రత్యర్థులు ఎవరైనా సరే మళ్లీ భీమిలిలో ముత్తంశెట్టి విజయపతాకం ఎగురవేస్తారన్నారు. మత్స్యకారులంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, ఎంపీపీలు దంతులూరి వాసురాజు, కంటుబోతు రాంబాబు, వైస్ ఎంపీపీలు బోని బంగారునాయుడు, సురపతి దుర్గాలమ్మ, సీనియర్ మత్స్యకార నాయకుడు చెన్నా దాసు, కార్పొరేటర్లు అక్కరమాని పద్మ, దొలపల్లి ఏడుకొండలు, లొడగల అప్పారావు, కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, సాంస్కృతిక విభాగం రీజినల్ అధ్యక్షుడు వంకాయల మారుతీ ప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, డైరెక్టర్లు తమ్మిన రామలక్ష్మణ, బాడితబోయిన రాములప్పడు, డోల దేవుడు, పార్టీ వార్డు అధ్యక్షులు జగుపల్లి ప్రసాద్, చిల్ల భాస్కరరెడ్డి, గుడ్ల పోలిరెడ్డి, గాడు శ్రీను, అల్లిపల్లి నరసింగరావు, పోతిన హనుమంతరావు, బొట్ట అప్పలరాజు, నరగడ రఘునాథ రెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు జీరు వెంకటరెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి, డబ్బీరు ప్రశాంతి, మద్దిల వెంకటరమణ, చిల్ల హరి, అక్కరమాని చినబాబు, నమ్మి లక్ష్మణ, పందిరి విజయ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు మేరుగు ఎల్లాజీ, బొడ్డు దుర్గారావు, పాట్నూరు చంద్రశేఖర్, సమ్మిడి శ్రీనివాసరావు, లచ్చుబుగత జగదీశ్వరరావు, మేరుగు సూరిబాబు, ముద్దాడ అప్పయ్యమ్మ, శిరుగుడి ఈశ్వరరావు, వెంపాడ సూరిబాబు, కొల్లి కోటిరెడ్డి, కొయ్య అప్పల సూర్యనారాయణరెడ్డి, దూడ ధనంకొండ, తదితరులు పాల్గొన్నారు.

పీఎం పాలెం : వైఎస్సార్ సీపీ భీమిలి నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ర్యాలీని క్రికెట్ స్టేడియం వద్ద ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా చెప్పారు. ర్యాలీలో నగరాలు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పోతిన శ్రీనివాసరావు, 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, 5, 6, 7 వార్డుల నాయకులు బొట్ట



సంగివలస ముగ్గురు అమ్మవార్ల ఆలయంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, చెన్నా దాస్, గుడ్ల పోలిరెడ్డి, పోతిన యల్లాజీ, పిల్లా సూరిబాబు, కృష్ణమూర్తి పాత్రుడు, వంకాయల మారుతీ ప్రసాద్, జామి శివకుమార్, కె.వరలక్ష్మి, రజని పాల్గొన్నారు.

మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయం

ఆనందపురం : సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసేంత వరకు వైఎస్సార్ సీపీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని వేములవలస జాతీయ రహదారిపై శనివారం ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక పైడితల్లిమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనతో ప్రజలకు ఎంతో దగ్గరయ్యామని చెప్పారు. తనపై నమ్మకంతో సీఎం జగన్ మరలా భీమిలి టికెట్ కేటాయించారన్నారు. దీంతో భీమిలిని మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించారన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కార్లు, బైక్‌లతో ర్యాలీగా తగరపువలస వెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, నాయకులు కాకర్లపూడి వరహాలరాజు, బంటుబిల్లి మణిశంకర నాయుడు, కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు, చందక సూరిబాబు, పిన్నింటి వెంకట రమణ, కోరాడ ముసలినాయుడు, లెంక రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



అన్నవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



తగరపువలస అంబేడ్కర్ విగ్రహం వద్ద ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కోలా గురువులు



క్రికెట్ స్టేడియం వద్ద ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



వేములవలసలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుని పూలమాలతో సత్కరిస్తున్న నాయకులు

అనంతుని పెళ్లి రాట నేడు

పద్మనాభం: పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి ఆలయంలో ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించనున్న అనంతుని కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం పెళ్లి రాట వేయనున్నారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం కుంతీ మాధవ స్వామి ఆలయ గాలి గోపురం వద్ద పెళ్లి రాట వేస్తారు.

ఫోరెన్సిక్ నిపుణుల పాత్ర కీలకం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జస్టిస్ మన్మధరావు

కొమ్మాది : సమాజంలో నేర వృత్తి పెరగడంతో పాటు నేరస్తులు వికృతంగా తయారవుతున్నారని, వారిని గుర్తించి శిక్షలు పడేలా చేయడంలో ఫోరెన్సిక్ మెడిసిన్ నిపుణుల పాత్ర కీలకంగా మారుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు అన్నారు. గీతంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టెక్నాలజీ 5వ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. న్యాయస్థానాలు ఇచ్చే తీర్పుల వెనుక ముఖ్యంగా క్రిమినల్ కేసుల్లో ఫోరెన్సిక్ మెడిసిన్ నిపుణుల నివేదికలు ఉపయోగపడతాయన్నారు. స్వయం నియంత్రణ, లోతైన పరిజ్ఞానం, సమాజం పట్ల బాధ్యతతో నిపుణులు కేసుల అధ్యయనంలో సహకరించాలన్నారు. కార్యక్రమంలో జి.నాగారెడ్డి, గీతం వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృతంగా ఫ్లెక్సీల తొలగింపు



మారికవలస హైవేపై తొలగించిన ఫ్లెక్సీ

మధురవాడ : ఎన్నికల కోడ్ పట్ల అధికార యంత్రాంగం చాలా అప్రమత్తంగా వున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే చాలా చోట్ల సచివాలయం, జీవీఎంసీ సిబ్బంది ఫ్లెక్సీలు, రాజకీయ నాయకుల పోస్టర్లు తొలగించేశారు. మారికవలస, మధురవాడ ప్రాంతాల్లో హైవేని ఆనుకుని ఉన్న ఫ్లెక్సీలు కూడా తొలగించారు. అలాగే సచివాలయాల్లో నాయకుల ఫొటోలున్న పోస్టర్లు, తోరణాలు వంటివి కూడా తొలగించారు.

భీమిలిలో ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండానే



అంబేడ్కర్ కూడలిలో బాణసంచా వెలిగిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద బాణసంచా కాల్చుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కొమ్మాది: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో మరలా వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలవనున్నారని ఆ పార్టీ 8వ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమిలి అభ్యర్థిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును శనివారం ప్రకటించిన నేపథ్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేరు ప్రకటించడంతో శనివారం సాయంత్రం జీవీఎంసీ 1, 2 వార్డుల నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో బాణసంచా వెలిగించి సీఎం వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపునకు శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు.

మధురవాడ: రానున్న ఎన్నికల్లో భీమిలి నుంచి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మళ్లీ పోటీ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవకాశం ఇవ్వడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం పీఎంపాలెం ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వద్ద బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం అంటూ నినాదాలు



బాణసంచా కాలుస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చేశారు. జీవీఎంసీ 5, 6, 7, 8 వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మనాభం: వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం సాయంత్రం పద్మనాభం జంక్షన్‌లో సంబరాలు చేశారు. భారీగా మందుగుండు సామగ్రి కాల్చారు. వైఎస్సార్ సీపీ జెండాలు పట్టుకుని జై జగన్, జై ముత్తంశెట్టి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు తాలాడ పద్మనాభం, బొలె అప్పలనాయుడు, సుంకర నారాయణరావు, గంగిరెడ్ల పద్మనాభ స్వామి పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ముత్తంశెట్టి

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. భీమిలి నియోజకర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి అవకాశం రావడంతో ముత్తంశెట్టి సతీసమేతంగా వరాహ లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆయన పేరిట అంతరాలయంలో అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు.

ముత్తంశెట్టికి అభినందనల వెల్లువ

సింహగిరికి వచ్చిన ముత్తంశెట్టికి 98వవార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సింహగిరిపై ముత్తంశెట్టికి పార్టీ నాయకులు, సింహగిరి వర్తకులు సింహాద్రి



సింహగిరిపై ముత్తంశెట్టికి జ్ఞాపిక అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, సింహగిరి వర్తకులు

నాథుడి జ్ఞాపిక అందజేశారు. అనంతరం ముత్తంశెట్టితో కలిసి అన్నవరం తరలివెళ్లారు. వైఎస్సార్ సీపీ 98వవార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు, వార్డు ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, నాయకులు కర్రి అప్పలస్వామి, సత్తిబాబు పాల్గొన్నారు.

‘అవంతి’లో ముగిసిన వర్క్‌షాప్

తగరపువలస : చెరకుపల్లి అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగు రోజుల పాటు బ్రెయిన్ ఒ విజన్ సంస్థ ఆధ్వర్యంలో డేటా సైన్స్ యూజింగ్ పైథాన్‌పై నిర్వహించిన వర్క్‌షాప్ శనివారం ముగిసింది. కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ డేటా సైన్స్ విభాగాలచే నిర్వహించిన వర్క్‌షాప్‌లో పలువురు నిపుణులు పాల్గొని మాట్లాడారు. ఇలాంటి సదస్సులతో జ్ఞానం పెరిగి భవిష్యత్‌లో మంచి ఉద్యోగాల సాధనకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పి.శ్రీలక్ష్మి, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్లు పి.సుదర్శన రావు, జి.రమాదేవి, ప్రిన్సిపాల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఆకుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



వలందపేటలో రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు వలందపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పరిశీలించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు గుర్తించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.9 లక్షలతో నిర్మిస్తున్నట్టు చిల్ల సూర్యనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నగిరెడ్ల రాంబాబు, కొనన శ్రీనివాసరెడ్డి, మొక్క శ్రీను, మొక్క సూర్యనారాయణరెడ్డి, నగిరెడ్ల వాసు, కోల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

పద్మనాభం: మండలంలోని ఐనాడలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదివారం ఎన్నికల ప్రచారం చేయనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు చెప్పారు. ఉదయం పది గంటలకు ప్రచారం ప్రారంభించనున్నారని తెలిపారు. మండలంలోని వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

ఐదుగురు పందెంరాయుళ్ల అరెస్ట్

పద్మనాభం: మండలంలోని బాందేవుపురం మామిడితోటలో శనివారం కోడి పందాలు ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ జె.సురేష్ తెలిపారు. వీరి నుంచి రూ.720 నగదు, నాలుగు ఫోన్లు, నాలుగు మోటార్ సైకిళ్లు, ఒక కోడి పుంజు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బోరు బావుల నిర్మాణానికి శంకుస్థాపన

పద్మనాభం : రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తన ఎంపీ నిధులు రూ.3.60 లక్షలతో మంజూరు చేసిన మూడు బోరు బావులను మండలంలోని రెండు గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు.

పాత కొవ్వాడలో తమటపు వారి వీధిలో ఒకటి, అనంతవరంలో పద్మశాలి, ముస్లిం వీధిలో ఒక్కొక్క బోరు బావి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.దామోదరరావు పాల్గొన్నారు.

62 పంచాయతీలకు సోలార్ లైట్లు

భీమునిపట్నం నియోజకవర్గం పరిధిలోని మూడు మండలాల్లో 62 పంచాయతీలకు సోలార్ వీధి లైట్లు ఏర్పాటు చేసేందుకు రాజ్యసభ్య సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు ఎంపీ నిధుల నుంచి రూ.24,86,720 మంజూరు చేసినట్టు వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. పద్మనాభం, ఆనందపురం, భీమునిపట్నం మండలాల్లోని పంచాయతీలకు ఈ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.

అమరజీవి శ్రీరాములుకు ఘన నివాళి



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు



పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బెటాలియన్ అధికారులు

పీఎం పాలెం : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని బక్కన్నపాలెం ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ గౌతమి సాలి ఆధ్వర్యంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెటాలియన్ అదనపు కమాండెంట్ సీహెచ్‌వీఎస్ పద్మనాభరాజు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ఇళయ సాగర్, డీఎస్పీ వి.నారాయణరావు, పి.సత్యం పాల్గొన్నారు.

తగరపువలస: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా భీమిలి ఆదర్శహిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి విద్యార్థులు శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని శ్రీరాములు 28 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారన్నారు. అప్పట్లో మద్రాస్ రాష్ట్రంలో కలిసి ఉండడం వల్ల తెలుగు వారు ఎన్నో అవమానాలకు గురయ్యేవారన్నారు. జీవీఎంసీ బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జాతీయ టీకా దినోత్సవంపై వివరించారు. ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, పిన్నింటి నాగమణి, బుగత మల్లిక, తదితరులు మాట్లాడారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



వీసీ ప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న గాయత్రి కళాశాల యాజమాన్యం

కొమ్మాది : రుషికొండలో గల గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల సెంట్రల్ ఆడిటోరియంలో శనివారం 12వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ప్రసాదరెడ్డి ప్రసంగించారు. గతంలోని జ్ఞాపకాలకు, భవిష్యత్‌లో బంగారు కళలకు మధ్య నిలిచే అందమైన వంతెన గ్రాడ్యుయేషన్ డే అన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, సాంకేతిక నైపుణ్యాలు అందిపుచ్చుకుని ఆత్మవిశ్వాసంతో విజయ ప్రస్థానాన్ని సాగించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను కళాశాల వైస్ ప్రెసిడెంట్ దక్షిణామూర్తి, ప్రొఫెసర్ ఎస్.రజని, కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.